ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

- వెయ్యి కోట్ల నిధులు తెస్తా.. అభివృద్ధి చేసి చూపిస్తా
- మీ బిడ్డగా ఆశీర్వదించండి.. అసెంబ్లీకి పంపండి
- బీఆర్ఎస్ హుజూరాబాద్ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్ రూరల్/హుజూరాబాద్ టౌన్, నవంబర్ 4: 'ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీతో రూ.వెయ్యి కోట్ల నిధులు తెస్తా. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా. మీ బిడ్డగా ఆశీర్వదించండి. అసెంబ్లీకి పంపండి. ప్రజా వ్యతిరేక శక్తులైన కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అరిగోసపడ్డం. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు. ఏడుసార్లు గెలిచి, మంత్రిగా పనిచేసి.. ప్రజా సమస్యలను పట్టించుకోని వ్యక్తి మనకు అవసరమా? ఆలోచించాలే.. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి. ఇచ్చిన మాట తప్పితే మరోసారి మిమ్మల్ని ఓటు అడగ.' అని బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఆయన జమ్మికుంట మండలంలోని నగురం, నాగారం, వావిలాల, పాపక్కపల్లి, సాయంత్రం మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల తర్వాత అర్హులందరికీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తాను గెలిచిన వెంటనే వావిలాలను మండలాన్ని ఏర్పాటు చేసి తీరుతానని స్పష్టం చేశారు. జమ్మికుంట మున్సిపల్‌ను ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నాయిని చెరువును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తానని, జమ్మికుంట చుట్టూ ఔటర్ రింగ్‌రోడ్డుకు కృషి చేస్తానని తెలిపారు.

నగురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

వావిలాల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

అమ్ముడుపోయిన నేతలను తరిమికొట్టండి

బీఆర్ఎస్ కండువా మీద గెలిచిన కొందరు ఇతర పార్టీలకు అమ్ముడుపోతున్నారని, పార్టీకి ద్రోహం చేసిన నాయకులను ఊళ్లోకి రానివ్వకుండా తరిమికొట్టాలని కౌశిక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను, నాయకులను కోట్లు పెట్టి కొనుగోలు చేసేందుకు ప్రతిపక్షాలు రంగం సిద్ధం చేశాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ బొమ్మపై గెలిచిన జడ్పీటీసీ శ్యాం ప్రజలకు సేవ ఎలా చేస్తారని ప్రశ్నించారు. అంతకుముందు పాడి ప్రచారం సందర్భంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్, వైస్ ఎంపీపీ తిరుపతిరావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు లింగారావు, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, నాగారం, నగురం, వావిలాల, పాపక్కపల్లి సర్పంచులు రాజ్‌కుమార్, పద్మ-రాజేశ్వర్‌రావు, శ్రీలత-సత్యం, మహేందర్, ఎంపీటీసీ మర్రి మల్లేశం, 9, 10, 11వ వార్డు కౌన్సిలర్లు రాము, విజయలక్ష్మి-మల్లయ్య, కళావతి-మోహన్ పాల్గొన్నారు. కాగా, మండలంలోని శాలపల్లి-ఇందిరనగర్, చెల్పూర్, రాజపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

జమ్మికుంట మండలం విలాసాగర్‌కు చెందిన సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి హుజూరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాడి కౌశిక్‌రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇనుగాల పెద్దిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇల్లందకుంట మండలం మల్యాల గౌడ సంఘంతో పాటు పలు కుల సంఘాల సభ్యులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణీసురేందర్‌రెడ్డి, సర్పంచ్ కొడుగూటి శారద, ఎంపీటీసీ లత, సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఐలన్న, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు రావుల రాజలింగారెడ్డి, కిషన్‌రెడ్డి, రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పింగిలి రమేశ్, వర్దినేని రవీందర్‌రావు, పోరెడ్డి శంతన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు వీణవంకలో 'పాడి' ప్రచారం

వీణవంక, నవంబర్ 4: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ హుజూరాబాద్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం మండలంలోని రామకృష్ణాపూర్, హిమ్మత్‌నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దిరెడ్డితో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెండో రోజు రెండు నామినేషన్లు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 4: హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి రెండో రోజు శనివారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. ఇందులో ఒకరు స్వతంత్ర అభ్యర్థి కాగా, మరొకరు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి నామినేషన్ వేశారని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మూడు గంటల్లోపు నామినేషన్ వేయాలని సూచించారు. అభ్యర్థులకు ఆర్వో కార్యాలయంలో అధికారులు సలహాలు, సూచనలు ఇస్తారని తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

లక్ష్మాజీపల్లిలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు తులసీదాస్

ఇల్లందకుంట, నవంబర్ 4: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని వైద్యాధికారి తలసీదాస్ సూచించారు. శనివారం మండలంలోని లక్ష్మాజీపల్లి గ్రామంలో ఇల్లందకుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం పాలైనప్పుడే నిర్లక్ష్యం చేయకుండా నేరు దవాఖానకు వస్తే, వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తామన్నారు. ఇక్కడ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సింగాపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు హుజూరాబాద్ టౌన్: కరపత్రం ఇస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని తదితరులు

ఇంటింటికీ బీఆర్ఎస్

- పథకాలు వివరిస్తూ.. ప్రజలను ఓటు అభ్యర్థించిన గులాబీ శ్రేణులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 4: పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్, అంబేద్కర్ చౌరస్తా, వరంగల్‌రోడ్‌లో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ఓటు అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం తన భర్త కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమె వెంట పురపాలక సంఘం వైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ వైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, అధ్యక్షురాలు, కౌన్సిలర్ కల్లెపల్లి రమాదేవి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకురాలు గొడిశాల పావని, కౌన్సిలర్లు కే లావణ్య, ఎం ఉమాదేవి, ఎం సృజన, కే జీవిత, తాళ్లపెల్లి శ్రీనివాస్, కుమార్‌యాదవ్, ముత్యంరాజు, ఉమామహేశ్వర్, వీ కిషన్, సీనియర్ నాయకురాలు ప్రభావతిరెడ్డి, కే శ్రీదేవి, పీ లతారెడ్డి, రేణుక, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఉన్నారు.

సింగాపూర్‌లో..

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 4: మండలంలోని సింగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామాధ్యక్షుడు కుమార్, యూత్ సభ్యులు రాకేశ్, అశోక్, వీరస్వామి, రాజ్‌కుమార్, శ్రీకాంత్, వంశీ, కౌశిక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

అభిమాని చేతిపై కౌశిక్ టాటూ

చేతిపై కౌశిక్ టాటూ వేయించుకున్న రమేశ్. (ఇన్‌సెట్‌లో టాటూ)

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 4: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తాటిపాముల రమేశ్ తన చేతిపై పార్టీ హుజూరాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చిత్రాన్ని టాటూగా వేయించుకొని అభిమానాన్ని చాటుకున్నాడు. తన అభిమాన నాయకుడి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. కాగా, ప్రచారంలో పాల్గొంటున్న రమేశ్ వేయించుకున్న టాటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తోంది.

సీతంపేటలో పంటకోత ప్రయోగం

పంట కోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న ఏవో గుర్రం రజిత

ఇల్లందకుంట, నవంబర్ 4 : మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన తెడ్ల రాజ అనే రైతు క్షేత్రంలో శనివారం వ్యవసాయాధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భగా ఏవో రజిత మాట్లాడుతూ, వానకాలంలో రైతులు ఎక్కువగా వరి సాగు చేశారని తెలిపారు. దిగుబడులను అంచనా వేసేందుకు పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సీజన్‌లో ఎకరానికి 28 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ఇక్కడ ఏఈవో రాకేశ్, రైతులు ఉన్నారు.